## మార్చి 21వ తేదీ నుండి పదో తరగతి పరీక్షలు

**- పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సబ్జెక్టు ఉపాధ్యాయులు సన్నద్ధం చేయాలి**
**- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక తరగతుల ద్వారా ప్రత్యేక దృష్టిని పెట్టాలి**
**- డీఈఓ రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సబ్జెక్ట్ టీచర్లు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం చెయ్యాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శు క్రవారం సాయంత్రం పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. పరీక్షల నిర్వహణకు ఎస్ఎస్సి బోర్డు, ప్రభుత్వం గురువారం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో మార్చి 21వ తేదీ నుండి జరగనున్న పదో తరగతి పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈవో సూచించారు. పదవ తరగతి పరీక్షలకు ఇంకా దాదాపుగా 95 రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఇక విద్యార్థులు పరీక్షలు రాయడానికి చదువుపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా చొరవ చూపాలని ఆయన సూచించారు. పరీక్షలు పూర్తి అయ్యే వరకు ప్రతీ సబ్జెక్టు ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలో ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతుల ద్వారా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయలకు డీఈఓ స్పష్టం చేశారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో నాగర్ కర్నూలు జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మాధ్యమాల 304 పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 10553 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని డిఇఓ తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్? 4వ తేదీ వరకు పదో తగగతి పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయని డిఇఓ తెలిపారు.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్?

| తేదీ | పరీక్ష | సమయం |
|---|---|---|
| 2025 మార్చి 21 | ఫస్ట్? లాంగ్వేజ్? | ఉదయం 9.30-12.30 |
| మార్చి 22 | సెకండ్? లాంగ్వేజ్? | ఉదయం 9.30-12.30 |
| మార్చి 24 | ఇంగ్లీష్ | ఉదయం 9.30-12.30 |
| మార్చి 26 | గణితం | ఉదయం 9.30-12.30 |
| మార్చి 28 | ఫిజిక్స్ | ఉదయం 9.30-11.00 |
| మార్చి29 | బయాలజీ | ఉదయం 9.30-11.00 |
| ఏప్రిల్? 2 | సోషల్? స్టడీస్? | ఉదయం 9.30-12.30 |

ఏప్రిల్ 3న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పరీక్ష, 4న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుందని డీఈవో రమేష్ కుమార్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## పార్లమెంట్ ముందు బీజేపీ ఎంపీల ఆందోళనలో పాల్గొన్న డికె.అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఆవరణలో ఆదివాసీ మహిళ, బీజేపీ సీనియర్ ఎంపీలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాడిని ఖండిస్తూ శుక్రవారం బీజేపీ ఎంపీలుపార్లమెంట్ ముందున్న గాంధీ విగ్రహం ముందు చేపట్టిన నిరసన ఆందోళనలో పాలమూరు ఎంపి.డికె.అరుణ పాల్గొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఇలాంటి దాడులను భారత్ సహించదు అంటూ ప్లకార్డుల ప్రదర్శన చేశారు.కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో ఆమె తో పాటు ఈటెల రాజేందర్, లక్ష్మణ్, ఇతర తెలంగాణ సహచర ఎంపీలు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్న మాజీ సర్పంచ్ రాధాకృష్ణ



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పథకం శుక్రవారం పెద్దమందడి మండలం, చీకరు చెట్టు తండా గ్రామంలో పంచాయతీ లో ఇంటింటి సర్వే నిర్వహించారు. మాజీ సర్పంచ్ రాధాకృష్ణ నాయక్ తో పాటు కార్యదర్శి ఇంటింటా సర్వే నిర్వహించారు అధికారులకు దగ్గర ఉండి లబ్ధిదారుల వివరాలను మాజీ సర్పంచ్ రాధాకృష్ణ నమోదు చేయించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, పాత్లావత్ ఖంద ర్, నున్సవత్ సునీల్, పాత్లావత్ కిషన్, మూడవత్ పులియ్య,వి. శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరసముద్రం కట్టను పరిశీలించిన నాయకులు మరియు అధికారులు.



**శ్రీరంగాపురం :** మండలంలోని వీరసముద్రం కట్ట వెనక బాగాన హృధాగా నీళు పోవడాన్ని గమనించిన స్థానికులు తహసిల్దార్ మురళి గౌడు కు మరియు సంబంధిత ఇరిగేషన్ అధికారులు అయిన డి ఈ కిరణ్ కుమార్ కి ఫోన్ ద్వారా తెలియజేయగా ఏఈ రాముని సంబంధిత స్థలానికి డిఈ పంపించడం జరిగింది. అధికారులతో పాటు మండల మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి వీరాసముద్రం కట్టను పరిశీలించడం జరిగింది. పరిశీలన అనంతరం మండల నాయకులు ఫోన్ ద్వారా వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కట్ట కల్లులో రంధ్రాలు పడి నీళ్లు వృధాగా పోతున్నాయి అని తెలియచేయడం జరిగింది. ఈ విషయం పై స్పందించి మెగారెడ్డి పూర్తి స్థాయి పరిశీలన జరిపించి రంధ్రాలను త్వరిత గతిన ఎలాంటి ప్రమాదం జరగకుండ మరియు నీళ్లను వృధా కాకుండ సమస్యను పరిష్కారం చేయవలసిందిగా ఉన్నత అధికారుకులకు కూడ చూచిస్తాను అన్నారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే మెగా రెడ్డి అధికారులతో మాట్లాడుతాను అని చెప్పడంతో నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ పలుస రాజ గౌడు, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఈ కురుమన్న, తాటిపాముల కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య, నాయకులు చిన్న గోవిందు, నీరెడీలు బోయ రామచేంద్రయ్య మరియు వెంకటయ్య పాల్గొనడం జరిగింది.

## నిరుద్యోగులు దళారులను నమ్మొద్దు - బి డి ఎం ఎచ్ ఓ.సౌభాగ్య లక్ష్మి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నిరుద్యోగులు మధ్య దళారీలను నమ్మి డబ్బు వృధా చేసుకోరాదని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వైద్య శాఖలో ఉద్యోగాలు వస్తాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ డాక్టర్ సౌభాగ్య లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నారాయణపేట పి. హచ్. సి.ఆసుపత్రిలో ఉద్యోగాల కొరకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా కొందరు నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని వారిని ఒకరు 9836330846, 9490673253,8276841598,అనే నంబర్ నుండి ఉద్యోగాలు ఇప్పిస్తానని అజ్ఞాత వ్యక్తి మోసం చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చింది అన్నారు. నిరుద్యోగులను దారి మళ్లిస్తు డబ్బులు గుంజేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఇలాంటి వారిని నమ్మవద్దని ఆమె సూచించారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అప్పగించిన ఎస్ఐ

### - పోగొట్టుకున్న ఫోన్లను సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానం తో గుర్తింపు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం చాకలి పల్లి గ్రామానికి చెందిన లొంక జైపాల్ రెడ్డి పోగొట్టుకున్న సెల్ఫోన్ ఎస్సై నరేష్ కుమార్ శుక్రవారం అందజేశారు అదేవిధంగా కోడేరు మండలం సింగయపల్లి గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి తన సెల్ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని బాధితులకు అందజేసినట్లు ఎస్సై తెలిపారు చాకలి పల్లి గ్రామానికి చెందిన లొంక జయపాల్ రెడ్డి దాదాపు ఏడాది క్రితం దాదాపు 15 వేల రూపాయలు విలువగల ఫోను పోగొట్టుకొని అప్పట్లోగోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు తెలియజేయగా కేసు నమోదు చేసుకుని సిఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ గుర్తించినట్లు తెలిపారు కోడేరు మండలం సింగపల్లి గ్రామానికి చెందిన రాములు నెల రోజుల క్రితం 22 వేల రూపాయల విలువగల సెల్ఫోను పోగొట్టుకొని స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**అమరచింత, మేజర్ న్యూస్:** పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరుస్తూ బిజెపి పార్లమెంటు సభ్యులపై దాడి చేసిన రాహుల్ గాంధీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అమరచింతలో బీజేవైఎం ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమరచింత పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో బీజేవైఎం కార్యకర్తలు ఊరేగింపుగా వచ్చి నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు మేర్వ రాజు మాట్లాడుతూ పార్లమెంటు సమావేశం జరుగుతుండగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరుస్తూ రాహుల్ గాంధీ మాట్లాడడం సరైనది కాదని హెచ్చరించారు. అదేవిధంగా పార్లమెంటు సాక్షిగా బిజెపి పార్లమెంటు సభ్యులపై దాడి చేయడం సరైంది కాదని హెచ్చరించారు. ఇదేవిధంగా కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులపై దౌర్జన్యాలు చేస్తే తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, హరికృష్ణ, బీజేవైఎం కార్యకర్తలు అశోక్ నంద, అశోక్, భూపాల్, సందీప్, ప్రశాంత్, నాని, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఈ. కి నూతన సర్కిల్ బాడిని పరిచయం చేసిన 1104 నాయకులు.



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా నూతన సర్కిల్ బాడిని మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా రీజినల్ అధ్యక్షుడు స్వామి , రీజినల్ సెక్రటరీ పాండు నాయాక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్యా గౌడ్ లు స్థానిక ఎస్.ఈ. సంజీవ రెడ్డి కి మర్యాద పూర్వకంగా కలిసిన శాలువా పూలమాల తో సన్మానించారు. అలాగే ఎమ్.ఎన్.పి. డి.ఈ. శ్రీనివాస్ ను సన్మానించారు. అనంతరం నారాయణపేట నూతన సర్కిల్ ఎన్నికలు గత నెల 19 ను ఏకగ్రీవంగా నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి కి పరిచయం చేయటం జరిగింది. నారాయణపేట నూతన సర్కిల్ అధ్యక్షుడు పోలెమోని గోవింద్ రాజు, సెక్రటరీ మొగులప్ప , వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు, అడిషనల్ సెక్రటరీ రవీంద్ర చారీ, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఎల్.ఐ. , బుచ్చయ్యా ఫోర్ మోన్ , ఎక్బాల్ జే.ఏ.ఓ. , రమేష్ జే.ఏ.ఓ. , జెంగిటి మల్లేష్ అడ్మిన్ సెక్షన్, యాసిన్ ఎల్.ఐ. , రాఘవేంద్ర శెట్టి ఎల్.ఐ., పవన్ కుమార్ పరాడే ఎస్.ఎల్.ఐ. , చిన్నయ్యా ఎల్.ఎమ్. , ఆర్గనైజింగ్ సెక్రటరీ జూల్.వెంకటేష్ ఆర్టిజన్ , బండి ఆనంద్ రీజినల్ కోశాధికారి లను , మరియు డివిజన్ నాయకులు మన్యం , మల్లేష్ గౌడ్ , మల్లేష్ రెడ్డి , వెంకట్ రెడ్డి, భీమప్ప, పరిజయం చేశారు. ఈ కార్యక్రమంలో 1104 డివిజన్ అధ్యక్షుడు మొగులప్ప, డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయాక్, అడిషనల్ సెక్రటరీ మధుసూదన్ గౌడ్, మహబూబ్ నగర్ సెక్రటరీ శ్రీనివాస్ , ఫోర్ మెన్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి - చిన్నంబావి ఎస్సై జగన్ మోహన్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** సోమవారం చిన్నంబావి మండలంలోని వెలగొండ గ్రామాలలోని గ్రామ పెద్దలతో, యూవకులతో మరియు మహిళలతో కలిసి సీసీ కెమెరాల పై మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు.

## డాక్టరేట్ ఆఫ్ లీటరేచర్ లో అడ్మిషన్ పొందిన డా వెంకట రాఘవేంద్ర



మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ : పీ యూ పీజీ కాలేజీ లో అర్థశాస్త్రం విభాగం లో సేవలందిస్తున్న డా వెంకట రాఘవేంద్ర మణిపూర్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లో డాక్టరేట్ ఆఫ్ లీటరేచర్ లో అడ్మిషన్ పొందారు. ఈ సందర్భంగా వీసీ వెంకట రాఘవేంద్రను శుక్రవారం అభినందించారు.పీహెచ్డీ డిగ్రీ తరువాత నిరంతరం పరిశోధనలు చెయ్యడం, అకాడమిక్ పరంగా నాణ్యత పాటించడం ద్వారా డాక్టరేట్ ఆఫ్ లీటరేచర్ లో అడ్మిషన్ వస్తుందని,తద్వారా పరిశోదనలు విస్తృత%శీ% గా చేయవచ్చునని అన్నారు. సంయుక్త సంచాలకులు డా అంకం భాస్కర్ ,అర్థశాస్త్ర విభాగాధిపతి డా జిమ్మీ కార్టన్ ,అధ్యాపకులు వెంకట రాఘవేంద్రను అభినందించారు.

## డిసెంబర్ నెల 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సరే పూర్తి చేయాలి - ఎంపీడీవో రహ్మతుద్దిన్



**మాగనూరు మేజర్ న్యూస్ :** డిసెంబర్ నెల 31 లోపు ఇంద్రమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడం జరిగిందని ఎంపీడీవో రహ్మతుద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలో మాగనూరు గ్రామపంచాయతి ఇండ్ల సర్వేలో భాగంగా శుక్రవారం పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప చేస్తున్న ఇందిరమ్మ మొబైల్ యాప్ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేలో ఎలాంటి పొరపాటు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈనెల చివరి వరకు కంప్లీట్ చేయాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...



**కోస్గి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితులకు చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో చెక్కులను బాధితులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పట్టణానికి చెందిన పుష్పలత, వెంకటమ్మ, ముత్యాలు కు చెక్కులను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్ భాను నాయక్,బాలేష్, తుడుం శ్రీనివాస్, బాలరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, చింటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్న శుక్రవారం క్రిస్టమస్ వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి డాక్టర్ రఫిక్,స్థానిక వైద్యుడు డాక్టర్ శ్రావణ్ కుమార్ లు కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు. తదుపరి విలేజ్ హెల్త్ రిజిస్టర్స్ ను ఆశా వర్కర్స్ కు డాక్టర్ రఫీ చేతుల మీదుగా ఆశా వర్కర్సకు అందించారు.

## టీబి నివారణకు కృషి చేయాలి. - డీఎంహెచ్ ఓ కృష్ణ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** టిబి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య అధికారి కృష్ణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల టీబి క్యాంపెన్లో భాగంగా గురువారం జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో టీబీ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ క్యాంపును సందర్శించారు. అక్కడికి వచ్చిన ప్రజలకు టీబి గురించి అవగాహన కల్పించారు . టీబి లక్షణాలున్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టిబి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ క్యాంపుకు 55 మంది హాజరు కాగా వారికి టీబి ,రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ క్యాంపులో గంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నరేష్, పోలేపల్లి గ్రామ వైద్యులు డాక్టర్ గురు ప్రసాద్, సిబ్బంది సుభాష్ చంద్రబోస్, శ్రీధర్ రెడ్డి, వేణుగోపాల్,యాసిన్, తిమ్మలు, ఆరోగ్య కార్యకర్తలు మాలతి, చంద్రకళ , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దూరులో నేడు అయ్యప్ప స్వామీ దేవాలయము దగ్గర మహా పడిపూజ

**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నేడు శనివారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామ అయ్యప్ప భక్తులు చికిని అంజి స్వామి శుక్రవారము ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి పూజ కార్యక్రమాన్ని పెద్ద మొత్తంలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## శనివారం నాడు ఆకాశ అద్భుతాలను ఆస్వాదిద్దాం..



**కోస్గి మేజర్ న్యూస్:** అరుదుగా సంభవించే ఆసక్తికర ఆకాశ వింతలను ఆస్వాదిస్తూ విషయ పరిజ్ఞానం విస్తృత పరుచుకోవాలని సైన్స్ ఉపాధ్యాయులు సిద్ది రాములు,వార్ల మల్లేశం లు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో ఖగోల అద్భుతాలు- పరిశీలన.. అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రోజు ఏర్పడబోతున్న శీతాకాలపు ఆయనాంతం గూర్చి విద్యార్థులకు వివరించారు. భూభ్రమణం లో భాగంగా సూర్యుడి భూమి మధ్య దూరం ఏడాదిలో ఒకసారి పెరగడం తగ్గడం జరుగుతుందని అన్నారు. వేసవిలో సూర్యుడికి దగ్గరగాను శీతకాలములోసూర్యుడికి దూరంగాను భూభ్రమణం జరుగుతుందని అన్నారు. భూమి సూర్యుడికి దగ్గరగా వచ్చినప్పుడు వేసవి ఆయనాంతం సూర్యుడికి దూరంగా భూభ్రమణం జరిగినప్పుడు శీ తాకాలపు అయనంతం ఏర్పడుతుందని అన్నారు. వేసవి అయనంతములో పగటికాలం ఎక్కువగా, శీతకాలపు అయనంతములో రాత్రి కాలం ఎక్కువగా ఉంటుంటుందని అన్నారు. శనివారం ఏర్పడబోతున్న శీ తాకాలపు అయనంతం లో భాగంగా సూర్యకాంతి 8 గంటలు చంద్రకాంతి 16 గంటలు ఉంటుందని అన్నారు. ఈ కారణంగా ఉషనోగ్రత లో మార్పులు సంభవిస్తాయని దేశ వ్యాప్తంగా కనిష్ఠ ఉషనోగ్రతలు తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. అనంతరం శీతకాల అయనంతం ఏర్పడే విధానం, భూభ్రమాణం తీరును వీడియో ప్రదర్శన ద్వారా విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ మున్సిపల్ సమస్యలు పరిష్కరించాలని నేడు హైదరాబాద్ లో జరిగే మున్సిపల్ కార్మికుల మహా ధర్నాకు, మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ పై మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ లు,మున్సిపాలిటీలో సుమారు 65 వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎన్ ఎం ఆర్ ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. అని సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్, కనీస వేతనం అమలు కావడం లేదు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదు అనేక నెలల తరబడి మున్సిపాలిటీలో వేతనాలు చెల్లించడం లేదు అని కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. అని అటువంటి వారికి. ప్రభుత్వం ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వడం లేదు. రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్టర్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు,కార్మికులకు పిఆర్సి లలో నిర్ణయించిన మినిమం బేసిక్- పే కనీస వేతనంగా చెల్లిస్తున్న ఆనవాయికి ఉంది. అని గత ప్రభుత్వం జీవో నెంబర్ 60 ప్రకటించినప్పటికీ జీవోలో పేర్కొన్న కేటగిరీల వారి వేతనాలను మున్సిపల్ కార్మికులకు దీంతో 11 పిఆర్సి నిర్ణయించిన కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %ఉ% ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు కర్రెమ్ కృష్ణ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మక్తల్ మున్సిపల్ అధ్యక్షులు సయ్యద్ జాకీర్ హుస్సేన్, టి మూర్తి,వెంకటగిరి, మారెప్ప, జి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత విగ్ర ప్రతిష్ఠాపన మహోత్సవం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో గత మూడు రోజుల నుంచి బాపని వారి యంత్ర తంత్రాలతో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గ్రామ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. బుధవారం రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత విగ్ర హ ఊరేగింపు నీలాభిషేకము, మరియు గురువారం రోజు శ్రీ రేణుక ఎల్లమ్మకు ధాన్యాభిషేకం జరిపినారు. శ్రీ కోధి నామ సంవత్సరము మార్గశిర బహుళ పంచమి తేదీ 20 -12 -2024 శుక్రవారం రోజు ఉదయం 10 గంటల 22 నిమిషాలకు మాఘ నక్షత్ర యుక్త అమృత సిద్ధియోగమునందు, శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమం సిపూరు గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సిపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయము లేనందున ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని ఎంతో సంతోషంతో ఈ విగ్ర ప్రతిష్టాపన మహోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారికి గ్రామ ప్రజలందరూ డబ్బులతో దరువులతో అమ్మవారిని ఊరేగింపు చేస్తూ భక్తిశ్రద్ధలతో పోలేలతో, బోనాలతో, తీర్థ ప్రసాదాలతో నైవేద్యం సమర్పించి, అందర్నీ సల్లగా చూడాలని ఆయుష్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని, రేణుక ఎల్లమ్మ దేవతకు మొక్కలు చెల్లించుకున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. రేణుక ఎల్లమ్మ గుడి ముందర ఉన్న ఈత చెట్టుకు చీరతో, బొట్లతో, పూలతో అలంకరించి సాక్షాత్తు అమ్మవారు నిలిచినట్టుగా కన్నులకు కలవవింపుగా అలంకరించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవతకు మొకులు తీర్చుకున్నారు. ఇట్టి రేణుక ఎల్లమ్మ విగ్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు సహకారంతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని జరిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు - ఏ ఎస్సై ఆంజనేయులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని కార్ల అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులకు సూచించారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రేవతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన మహిళ ఎంపి పట్ల అనుచితంగా ప్రవర్తించిన రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పార్లమెంట్ లో నాగాలాండ్ కు చెందిన గిరిజన మహిళా ఎంపి.పాంగ్ సాన్ కోక్యాన్ పట్ల పార్లమెంట్ విపక్ష నేత రాహుల్ గాంధీ అనుచితంగా ప్రవర్తించిన తీరు సమంజసం కాదని ఆయనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక గిరిజన మహిళ ఎంపి పట్ల అసౌకర్యంగా రాహుల్ గాంధీ ప్రవర్తించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎప్పుడు రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని తిరిగే ఆయనకు మహిళల పట్ల వ్యవహరించే తీరు రాజ్యాంగం నేర్పిందా అని ప్రశ్నించారు. రాజ్యాంగంపై చిత్త శుద్ధి లేనివారే ఇలా ప్రవర్తిస్తారు అన్నారు. ఇప్పటికైనా రాహుగాంది నిజస్వరూపం సొంత కాంగ్రెస్ నాయకులు గుర్తిస్తే మంచిదని హితవు పలికారు.

## కేటిఆర్ పై అక్రమంగా కేసులు పెట్టడం దుర్మార్గం - ఎస్.రాజేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దిన ఘనత కెటిఆర్ కే దక్కుతుందని 2014 తరువాత హైదరాబాద్ నగరానికి వచ్చిన పేరొందిన జాతీయ అంతర్జాతీయ సంస్థల వేలాది కోట్ల పెట్టుబడులు కెటిఆర్ చలువే అన్నారు నారాయణపేట తొలి ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో వచ్చిన లక్షలాది కొలువులకు కారకుడు కెటిఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టడం కుట్రపూరితంగా రాజకీయం చేస్తుందన్నారు. దమ్ము ధైర్యం ఉంటే కేటీఆర్ పై పెట్టిన కేసులకు సంబంధించిన ఫార్ములా ఈ రేసు అంశాలపై అసెంబ్లీ లో చర్చకు పెట్టాలని అవినీతి అక్రమాలకు నిలువెత్తు నిదర్శనమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కీటీఆర్ పై అక్రమంగా కేసులు పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపూరిత చర్యలను ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెపుతారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతగాక ప్రతిపక్ష పార్టీ నాయకులపై కేసులతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుందని అన్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు న్యాయం చేయండి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి కేజీబీవీ విద్యార్థుల చదువుకు భంగం కలవకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జడ్చర్ల లోని కేజీబీవీ విద్యార్థులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 15 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయనీ, దాదాపు 3,000 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారన్నారనీ, సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది చేపట్టిన ఆందోళన కారణంగా విద్యార్థులు విద్యకు దూరమై 11 రోజులు గడుస్తున్న ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో, విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే టీచర్స్ రోడ్ల పైన ధర్నా లు చేస్తుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని నిల దీశారు. పరీక్ష సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థులు టెన్షన్ పడుతూ భయబ్రాంతులకు గురవుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సర్వ శిక్ష అభియాన్, కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనీ అన్నారు. లేదంటే విద్యార్థులతో ఆందోళనకు దిగుతున్నామన్నారు. రెండు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రవీణ్, నందు, ఈశ్వర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ కార్యక్రమం.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఎం కప్ బహుమతులు అందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కప్ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, గ్రామీణ స్థాయిలో ఉన్న యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు, ప్రతి ఒక్కరూ విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో సెక్రెటరీ బాబూలాల్ నాయక్, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్ నాయక్, పుస్తకాల రాహుల్, రమకాంత్ రెడ్డి, చిత్తారి శ్రీను, పి ఈ టి యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

# సీఎం కప్ కరాటే పోటీలకు కింగ్ ఫోటోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థుల ఎంపిక.



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభా చాటి పతకాలు సాధించాలని విద్యార్థులకు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్ అన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ జిల్లాస్థాయి కరాటే ఎంపికల్లో స్థానిక గాంధీ రోడ్ హై స్కూల్ లో కింగ్ ఫోటోకన్ అకాడమీ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తో శిక్షణ పొందుతున్న కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభా చాటి ఈనెల 29 నుంచి హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రి తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో సీనియర్ విభాగం కుమితేలో 55కేజి కేటగిరిలో మహమ్మద్ అర్ష జమీల్, o75కెజి లో మహమ్మద్ హజేఫ్ షరీఫ్, -60కేజీ లో మహమ్మద్ మోహినుద్దీన్, జూనియర్ విభాగంలో -61కేజీ లో ఎండి. బాలే షరీఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్ తన నివాసంలో కరాటే విద్యార్థులను అభినందించి పూలమాలలు, శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో పాటు కరాటే శిక్షణ అందజేస్తున్న జహంగీర్ పాష ఖాద్రిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఖలీద్ నవీద్ , ఖాజ ఖుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## - డిఇఓ రమేష్ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.కల్వకుర్తి మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, తర్నికల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనం, వంట సరుకులు, కూరగాయలు తనిఖీ చేసి శుచి, శుభ్రత తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదుల్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, శుద్ధి చేసిన నీటిని అందించాలన్నారు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు, పాఠశాలలకు సమయపాలన పాటించాలని ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను డిఇఓ పరిశీలించారు. డిఇఓ వెంట కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# నేడే సినీ యాక్టర్, ప్రొడ్యూసర్ రచయిత ప్రముఖ వక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ కుమార్

- మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ్ చే చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో
- మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10 వ, ఇంటర్ విద్యార్థుల అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ విజేయిందర బోయి , జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్
- జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి
- చేయూత అధ్యక్షులు ఎలమశెట్టి వెంకటేశ్వర్లు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10 వ, ఇంటర్ విద్యార్థుల అవగాహన సదస్సు కార్యక్రమం శనివారం రోజున చేపడుతున్నటు చేయూత అధ్యక్షులు ఎలమశెట్టి వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ్ ,సినీ యాక్టర్, ప్రొడ్యూసర్ రచయిత ప్రముఖ వక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ కుమార్,జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ ,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్యశాఖ అధికారి వీరితోపాటు మండల తాసిల్దార్ ,ఎంపీడీవో ,ఎంఈఓ ,ఎస్సై పాల్గొంటున్నారు . ఈ సందర్భంగా మిడ్జిల్ మండల కేంద్ర పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రయివేట్ స్కూల్ విద్యార్థులు ఈ గొప్ప అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి, మిడ్జిల్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ,మండల తాసిల్దార్ ఎంపీడీవో,అధికారులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు... వివిధ గ్రామాల పెద్దలు, పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించి, విజయవంతం చేయాల్సిందిగా అద్యక్షులు వెంకటేశ్వర్లు కోరారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- పంచాయతీ కార్యదర్శి సుధర్శన్
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణేకోట మల్లేష్



**మిడ్జిల్, మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల పరిధి రాణిపేట గ్రామంలో అర్హులైన నిరుపేదలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, గ్రామాల్లో ప్రతి నిరుపేదలను గుర్తించి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందని,పారాధర్శకంగా నిర్వహిస్తున్నాము అని పంచాయతీ కార్యదర్శి సుధర్శన్ అన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణేకోట మల్లేష్ గ్రామంలో అర్హులైన వారిని గుర్తించేందుకు ప్రతి ఇంటికి తిరిగి సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు త్వరలోనే చేకూరుతాయని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,వెంకటయ్య ,మాసయ్య ,నాగమ్మ ,అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు రైతులు నష్టపోకుండా

## - వరి ధాన్యం సేకరణ పూర్తి చేస్తాం



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** మేఘాల ఉధృతి వరి రైతులకు ఆందోళన గురి చేస్తుందని అందుకే వెనువెంటనే సెంటర్లలో వరి కొనుగోల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నతాండ్రపాడు గ్రామ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. వరి కొనుగోలులో జాప్యం లేకుండా ఉండాలంటే రైతులు అధికారులతో సాగు ధ్రువీకరణ తో పాటు వరి ధాన్యం17% తేమ ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా తూకం ప్రక్రియ పూర్తి చేసి లారీలతో వెంటనే ధాన్యాన్ని తరలించే బాధ్యత తమదేనని అన్నారు. రైతుల వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించిన వారం లోపే వారి అకౌంట్లో డబ్బులు జమ చేస్తున్నామని ఆయన రైతులతో అన్నారు. తమ వరిధాన్యాన్ని బాగా ఆరబెట్టి ఎదురు చూడడం రైతుల వంతైందని గన్ని బ్యాగులు సకాలంలో రావటం లేదని తెలుగుదేశం నాయకుడు సుధాకర్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. తాము ఇండెంట్ పెట్టిన వెంటనే సివిల్ సప్లై అధికారులు గన్నీ బ్యాగులను కొనుగోలు సెంటర్లకు పంపుతున్నారని, ఈ విషయంలో జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారాలు అందిస్తుందని, కొనుగోలు ప్రక్రియను వీలైనంత త్వరలో ముగిస్తామన్నారు.

# ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి. - ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం తెలిపారు. శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్స్, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్సు కు స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ శివరాం మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు, రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించరాదని, ఆస్పత్రి ఆవరణలో ఎవరిని డబ్బులు అడగరాదన్నారు, నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, అదేవిధంగా రెండు నెలల్లో నేషనల్ క్వాలిటీ టీం ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శిస్తారని శాఖల వారీగా సంసిద్ధం కావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వైద్యులు రాముల నాయక్, యశోద భాయ్, అన్నపూర్ణ, వసంత, విష్ణు, శివ, ఉదయ్, స్వప్న, శిరీష, ప్రశాంతి, నర్సింగ్ సూపర్డెంట్ శిరోమణి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ జాయ్ మెర్సీ, సునీత, హెడ్ నర్స్ బాలమణి, ఫార్మసిస్టులు మైఖేల్ మనోహర్, కవిత, కావ్య, ల్యాబ్ టెక్నీషియన్స్ భారతి,రఘు,రహీమ్ , శ్రీకాంత్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి పోటీ ప్రపంచం లో సాఫ్ట్ స్కిల్స్ తప్పనిసరి - రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో ఫార్మసి ఆడిటోరియంలో ఎంసీఏ మరియు ఎంబీఏ విభాగాలు సంయుక్తంగా సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉద్యోగ అవకాశాలపై వర్క్ షాపు నిర్వహించాయి. ఈ కార్యశాలకు ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ చెన్నప్ప హాజరై మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో సాఫ్ట్ స్కిల్స్ తప్పనిసరి అని,సాంకేతిక నైపుణ్యాలు కంటే భిన్నంగా ఉంటాయని , కానీ సమర్థవంతమైన కమ్యూనికేషన్, సమస్యలను పరిష్కరించడంలో సమర్థత, టీమ్ వర్క్, ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలు సాఫ్ట్ స్కిల్స్ లో భాగమని అన్నారు. టౌసీఫ్ అహ్మద్ భారీ ట్రైనర్ మేజిక్ బస్ ఇండియా మాట్లాడుతూ ,లిజనింగ్ స్కిల్, స్పీకింగ్ స్కిల్స్, రీడింగ్ స్కిల్స్ ఎలా అభివృద్ధి చేసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ గౌస్ మొయినుద్దీన్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ నాగసుధ, అధ్యాపకులు డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ సబిత, డాక్టర్ జావేద్ ఖాన్, ఫార్మసీ కాలేజ్ విభాగాధిపతి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో విద్యార్థికి ద్వితీయ స్థానం




**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని స్టేడియంలో ఈ నెల 18వ తేదీన జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ కరాటే పోటీల్లో స్థానిక మున్సిపల్ పరిధిలోని ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పూజిత ప్రతిభ చాటి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు హెడ్మాస్టర్ హేమచంద్రుడు, కరాటే మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థి పూజిత 47 కేజీల కేటగిరిలో జిల్లాస్థాయిలో రజత పతకం అందుకున్నట్లు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థి పూజితను హెడ్మాస్టర్ హేమ చంద్రుడు, ఫిజికల్ డైరెక్టర్ పరశురాములు, కరాటే మాస్టర్ సత్యనారాయణ, ఇతర ఉపాధ్యాయులు అభినందించి పూలమాలలు, శాలువాతో సత్కరించారు.

### కౌకుంట్ల మండల కేంద్రంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలంలోని కురుమూర్తి కన్య స్వామి ఇంటిదగ్గర దేవరకద్ర పూజ్య గురువులు శ్రీ కరణం రాజు గురుస్వామి వారి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవరకద్ర కౌకుంట్ల వివిధ మండలాల అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు పూజ అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్న ప్రసాదం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరణం రాజు బాలరాజు గురుస్వామి బుచ్చన్న స్వామి,మహేష్ గురు స్వామి రమణ గురుస్వామి, హనుమంతు గురు స్వామి, శ్రీనివాస్ స్వామి,నరేష్ స్వామి, శాంతి గురు స్వామి చందు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబాత్రియ పీఠాధిపతిని కలిసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాయకులు



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అంబత్రయ క్షేత్ర పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ స్వామీజీ అన్నారు. ఈ సందర్భంగా . అంబాత్రాయ త్రిశక్తి పీఠం పీఠాధిపతి శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి ఆశీర్వాదం తీసుకున్నమని. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న. వర్కింగ్ ప్రెసిడెంట్. జములయ్య. రాష్ట్ర సెక్రెటరీ అధికార ప్రతినిధి. దొబ్బలి ఆంజనేయులు యువకులు.అన్నారు. వారి వెంట.కౌకుంట్ల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు విజయ్.దేవరకద్ర అంబేద్కర్ సంఘం యువకులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాకు అధికారుల అండ దండలు

## - కలెక్టర్ హెచ్చరించిన... మారని మాఫియా తీరు
## - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని అధికారులకు హెచ్చరికలు జారీ చేసిన, ఇసుక మాఫియా తీరు మారలేదని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం నేనుసైతం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణాన్ని అరికట్టాలని కలెక్టర్ ఆదేశించి 24 గంటలు గడవక ముందే దేవరకద్ర మండలం నాగారం గ్రామ శివారులో ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుందని ఆయన తెలిపారు. ఇసుకను పెద్దరాజమూరు వాగు నుండి నాగారం గ్రామం మీదుగా తరలించేందుకు ప్రయత్నిస్తుండగా, నాగరం గ్రామ శివారులో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిందని ఆయన పేర్కొన్నారు. మైనర్లు ఇసుక ట్రాక్టర్లు నడుపుతూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, దీంతో ఈ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన వాపోయారు. ఈ ట్రాక్టర్ బోల్తా పడటంతో పెద్ద రాజమూర్ నుండి నాగారం వైపు వెళ్లే స్కూల్ విద్యార్థులకు తీవ్ర అంతరాయం జరిగిందని, రోడ్డు మొత్తం ఇసుక చెల్లాచెదురుగా పడడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయం బయటికి పోకుండా ఇసుక మాఫియా వెంటనే జెసిబి ని తీసుకువచ్చి ట్రాక్టర్ను తీసుకొని పక్కకు నెట్టి వేయడం జరిగిందన్నారు. దేవరకద్ర తహసీల్దార్, ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలి... పట్ట పగులు ఇసుక అక్రమ రవాణా చేస్తూ ట్రాక్టర్ బోల్తాపడ్డ, ఇప్పటికీ దేవరకద్ర పోలీసులు, రెవిన్యూ అధికారులు ఇసుక మాఫియాపై కేసులు నమోదు చేయకపోగా, ట్రాక్టర్లును సీజ్ చేయకపోవడం, ట్రాక్టర్ నడిపిన మైనర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తే, దేవరకద్ర అధికారులు ఇసుక మాఫియాతో కుమ్మక్కయ్యారని స్పష్టమవుతుందని ఆయన ఆరోపించారు. దేవరకద్ర ఇసుక మాఫియాకు దేవరకద్ర రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సహకరిస్తున్నారని, దేవరకద్ర తహసీల్దార్, ఎస్ఐలపై కలెక్టర్ విజయేంద్ర బోయి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ వూషూ పోటీలకు ఎంపికైన మిడ్జిల్ సెయింట్ మేరీ హై స్కూల్ విద్యార్థి




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 19వ తేదీ నాడు మహబూబ్ నగర్ పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన వూషూ పోటీలు నిర్వహించారు. మిడ్జిల్ కి చెందిన విద్యార్థి ,విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వడం జరిగిందని సీనియర్ కరాటే మాస్టర్ మొహమ్మద్ గౌస్ తెలిపారు. విద్యార్థులు మిడ్జిల్ కి చెందిన సెయింట్ మేరీ హై స్కూల్ కి చెందిన విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం చాలా గర్వకారణమని తెలిపారు. ఈ విద్యార్థులను శుక్రవారం రోజు సెయింట్ మేరీ స్కూల్లో ప్రత్యేకంగా యాజమాన్యం వారికి పథకాలు సర్టిఫికెట్లు అందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వీరిలో అండర్ 14 ఇయర్స్ విభాగంలో నిల్వ నాయక్ సిల్వర్ మెడల్ , అండర్ 17 ఇయర్స్ బాలికల విభాగంలో ఆలీషా తబషుం బంగారు పతకాలు , మురారి , అంజి, వెండి పతకం వీరితోపాటు అండర్ 17ఇయర్స్ విభాగంలో అలీషా ఉమేరా, రాష్ట్రస్థాయి వూషూ ఎంపిక అయింది. విద్యార్థులకు పథకాలు అందిస్తూ రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్న విద్యార్థులను అభినందిస్తూ జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులందరూ సెయింట్ మేరీ హై స్కూల్ మిడ్జిల్లో చదువుతూ వూషూ శిక్షణ తీసుకున్నారు.సాధించిన విద్యార్థులకు స్కూలు ఆవరణలో బహుమతులు అందించిన సెయింట్ మేరీ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంప్రయిల్ జోసెఫ్, డైరెక్టర్ షినా, ప్రిన్సిపల్ లింగం, రవికుమార్, సజేష్, శ్రీను, దుర్గాభవాని, హేమలత ,ప్రవీణ్,తల్లి దండ్రులు లక్ష్మణ్ ,జహీర్ లు విద్యార్థులను అభినందిస్తూ స్కూల్ విద్యార్థులు ఈ పథకాలు సాధించడం చాలా గర్వకారణం అని భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలలో పథకాలు సాధించి స్కూల్ కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు వాకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వీరిని శిక్షణ ఇచ్చినటువంటి సీనియర్ కరాటే మాస్టర్ మహమ్మద్ గౌస్ ను వారు అభినందించడం జరిగింది.

## ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు అరెస్ట్

### - నూతన జాతీయ విద్యా విధాన్ని రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని అసెంబ్లీ ముట్టడి అరెస్టు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** శుక్రవారం మహబూబ్ నగర్ నుండి బయలుదేరిన ఏఐఎస్ఎఫ్ నాయకులను జడ్చర్ల బైపాస్ పైన అడ్డుకొని జడ్చర్ల పోలీస్ స్టేషన్ కి తరలించారు.అరెస్టు చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, లక్ష్మణ్ లక్ష్మణ్ ,రాజేష్ లను చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు మాట్లాడుతూ ,నూతన జాతీయ విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారని అన్నారు. మతతత్వ భావజాలాన్ని విద్యార్థులపై రుద్దాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసేంతవరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీలో నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక విడుదల



**పాలమూరు మేజర్ న్యూస్:** టీ ఎస్ యూ టీ ఎఫ్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రికలను జెడ్పి సీఈఓ వెంకట్రెడ్డి ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రవి కుమార్, వెంకటేష్ ఇతర నాయకులతో కలిసి శుక్రవారం జడ్పి కర్యాలయం లోఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తమ సంఘం రాష్ట్ర విద్య,వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో డిసెంబర్ 28 నుండి 30 వరకు జరుగుతున్నాయన్నారు. మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై లోతైన చర్చ జరుపబోతున్నామని, మొదటిరోజు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరు కానున్నారని తెలిపారు.రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ లు వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారని తెలిపారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్ కిష్టయ్య,జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, జిల్లా కోశాధికారి విభాస్కర్,జిల్లా కార్యదర్శులు డి అజయ్, హేమంత్ కుమార్, శివరాజ్, ఖాదరయ్య, జయంతి, అర్చన, జిల్లా నాయకులు హేమలత, కనకమ్మ,వివిధ మండలాల బాధ్యులు శంకర్ నాయక్, చంద్రయ్య, కథలయ్య, రాములు,అయూబ్,కన్నయ్య, ఎం శ్రీనివాస్, డబ్బ్యా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ని అవమానిస్తే సహించం - బ్యాగరి వెంకటస్వామి, స్టేట్ కో-ఆర్డినేటర్.



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం ముందు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం బ్యాగరి వెంకటస్వామి మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని రచించి భారత దేశానికి దశ దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అన్నారు. ఆయన జీవితమే దేశ ప్రజల కోసం అనగారిన వర్గాల కోసం త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి, అలాంటి వ్యక్తిని దేశ ప్రజలు అనుక్షణం గుర్తు చేసుకోవడం ఈ మనువాద భాజాపా నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తక్షణమే అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి రాజ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గండీటి చిన్న. జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి మహేందర్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోనెల ఆనంద్. జిల్లా ఉపాధ్యక్షులు టంకర దాసు, బ్యాగరి సత్తయ్య. జిల్లా అధికార ప్రతినిధి-గుడ్ల రవికుమార్. జిల్లా కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు. హన్వాడ మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య. మూసాపేట్ మండల కన్వీనర్ యాదయ్య నాయకులు కర్రె రవికుమార్. బెండ శ్రీనివాసులు. చెన్నారాయుడు. ప్రవీణ్. మురళి. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ బాక్సింగ్ పోటీలో కొత్తకోట విద్యార్థికి వెండి పతకం



**కొత్తకోట మేజర్ న్యూస్ (డిసెంబర్ 20):** పాలమూరు జిల్లా మినీ ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 19న నిర్వహించిన సీఎం కప్ బాక్సింగ్ ఈవెంట్లో అండర్ 14 సంవత్సరాల 48 కేజీల విభాగంలో కొత్తకోటకు చెందిన ఎస్కే బాబా అజ్మీర్ వెండి పతకం సాధించారు. ఈ సీఎం కప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేం ధీర జాయింట్ కలెక్టర్ సురేంద్ర ప్రతాప్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ వైస్ చైర్మన్ డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాసులు జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి తదితరులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోటీలో గెలుపొందిన విద్యార్థి ఎస్కే బాబా అజ్మీర్ ను డివైస్ ఓ శ్రీనివాసులు సెక్రటరీ శారదాబాయ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ సీనియర్ కోచ్ నర్సింహులు అహ్మద్ పలువురు అభినందించినట్లు మాస్టర్ అబ్దుల్ నబీ తెలిపారు.

## సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..
## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి




**కొత్తకోట మేజర్ న్యూస్ (డిసెంబర్ 20):** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా కొత్తకోట మండల పరిధిలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయనియులు సమ్మెబాట పట్టడంతో గత ఏడు రోజులుగా విద్యార్థుల చదువులు నిలిచిపోవడంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈనెల 6 నుండి కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ సమ్మె చేస్తున్న కస్తూర్బా గాంధీ బోధన సిబ్బంది నిరాహారిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె వల్ల విద్యార్థులకు బోధనపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. విద్య బోధన కుంటుపడింది విద్యార్థులకు తక్షణమే తరగతులు నిర్వహణ జరిగేలా చూడాలని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా తక్షణమే సమస్యలకు పరిష్కరించి విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల భద్రత కల్పించాలి వారికి కనీస వేతనం పే స్కేల్ అమలు చేస్తూ ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10. లక్షలు ఆరోగ్యశ్రీ బీమా 5 లక్షలు సౌకర్యం కల్పించాలాని.. విద్యాశాఖ నియామకంలో వెయిటేజ్ కల్పించి 51. సంవత్సరాల నుండి పదవి విరమణ ఉన్నవారికి బెనిఫిట్ 20 లక్షలు కల్పించాలని ప్రభుత్వం గుర్తింపు కార్డును జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు .మొగిలి. మండల నాయకులు.నిఖిల్. విద్యర్తిలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెవైఎం నాయకులు




**మదనాపురం మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమాన పరిచిన కారణం మరియు పార్లమెంట్ సాక్షిగా తోటి పార్లమెంట్ సభ్యుడు సారంగపాణి పై దాడి చేసిన కారణంగా వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లీ రాజశేఖర్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సుధీర్ రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు రాజు చాణక్య హరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించండి

### - కేజీబీవీ విద్యార్థులు విద్యకు దూరం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ 11 రోజుల కాలం పాటు సమ్మె చేయడం జరుగుతుంది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 15 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి .3,000 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యార్థులు విద్యకు దూరమై 11 రోజులు గడుస్తున్న ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోవడం లేదని శుక్రవారం ఎస్ ఎఫ్ ఐ నాయకులు అన్నారు. ప్రజాపాలన అంటూ రాష్ట్రంలో, విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే టీచర్స్ రోడ్ల పైన ధర్నా లు చేస్తుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని నిల దీశారు .విద్యార్థులు చదువులేక హాస్టల్లో ఉండే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పరీక్ష సమయం దగ్గరికి వస్తున్న సందర్భంలో విద్యార్థులు టెన్షన్ పడుతూ భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు.మహబూబ్ నగర్ అర్బన్ మరియు రూరల్ కేజీబీవీ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేషారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి సర్వ శిక్ష అభియాన్, కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో 15 గురుకుల ముందు విద్యార్థులతో ఆందోళనకు దిగుతున్నామన్నారు .రెండు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రవీణ్ ,నందు ,ఈశ్వర్ ,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను సమర్థించడం సరికాదు

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థించడం సరికాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి పోగు ప్రేమదాసు అన్నారు. అల్లంపూర్ టౌన్ అంబేద్కర్ విగ్రహం ముందు సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం పై రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా అంబేద్కర్ ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయని అన్నారు ఆయన తన మనువాద సిద్ధాంతాన్ని బయటపెట్టారని కేంద్ర హోమ్ మంత్రిగా ఉండే అర్హత తనకు లేదని ఆయన చేసిన వ్యాఖ్యలు పార్లమెంటుతో పాటు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది అని అలాంటి వ్యక్తిని ప్రధాని వెనుక వేసుకోరావడం సరికాదని విమర్శించారు ఆయన పార్లమెంటు సభ్యత్వం రద్దుచేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. భారత రాజ్యాంగం పై భాజపా చేస్తున్న దాడిని ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి రైతు సంఘం నాయకుడు నరసింహ ఊట్కూరు మాజీ సర్పంచ్ జగజీవన్అయ్య స్వామి పుల్లన్న జయన్న శ్రీను బాబు మాలిక్ భాష దావీదు రవి .జకరయ్య చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ పై బి ఆర్ ఎస్ నేతల దాడిని ఖండిస్తున్నాం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పై టిఆర్ఎస్ నేతలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కొంకి రమేష్ అన్నారు దళిత స్పీకర్ పైన కాగితాలు ముఖంపై విసిరేస్తూ అతనిపై దాడికి ప్రయత్నించిన టిఆర్ఎస్ నేతల దురాకారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఒక దళిత స్పీకర్ను సభలో అవమానపరుస్తూ అవహేళన చేస్తున్నటువంటి బీఆర్ఎస్ నేతల వికృత చేష్టలను తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు స్పీకర్ పై దాడికి ప్రయత్నించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ దాడిలో కీలక పాత్ర పోషించిన హరీష్ రావు కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని తెలిపారు.

## అనంతపురం గుట్టల్లో కోర్టు నిర్మాణం సరైనది కాదు

### - ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మున్నాభాష




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి దూరంగా అనంతపురం గుట్టల్లో కోర్టు నిర్మాణం సరైనది కాదని ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మున్నాభాష అన్నారు. శుక్రవారం మూడవరోజు న్యాయవాదుల నిరసన దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మున్నాభాష మాట్లాడుతూ.. అనంతపురం గుట్టల్లో కోర్టు నిర్మాణం చేయరాదని.. గద్వాల పిజెపి క్యాంపు స్థలంలో నే నూతన కోర్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతపురం గుట్టల్లో కోర్టును నిర్మిస్తే కక్షిదారులకు, న్యాయవాదులకు రక్షణ ఉండదన్నారు. కోర్టుల చుట్టూ తిరిగేది ఎక్కువశాతం మధ్యతరగతి దిగువ తరగతి ప్రజలే అని.. దూరం పెరగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. అనంతపురం గుట్టల్లో కోర్టు నిర్మాణాన్ని ఎంఐఎం పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. మా పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి ఈ సమస్యను తీసుకొని పోయి న్యాయం జరిగే విధంగా పోరాడుతామని న్యాయవాదులకు మాట ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులతో పాటు ఎంఐఎం జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇమాముద్దీన్, మండల అధ్యక్షులు ఎండి రఫీ, జిల్లా సెక్రెటరీ షర్ఫుద్దీన్, యువ నాయకులు, ఎండి నదీమ్, జుబేర్, అశ్వక్, రహీం, రిహాన్, జహంగీర్, అన్ను, కలీం, అంజాద్, అబ్దుల్ రహీం, అస్లాం పాల్గొన్నారు.

## అమిత్ షాను అరెస్ట్ చేయాలని నిరసన.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో అవమానించిన అమిత్ షాను అరెస్టు చేసి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కల్వకుర్తి పట్టణం పాలమూరు చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహ వద్ద సిఐటియు, కెవిపిఎస్, రైతు సంఘం, కార్మిక సంఘం, ప్రజానాట్యమండలి ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఆంజనేయులు, పరశురాములు, ఏపీ, మల్లయ్య, జంగయ్య, ,మల్లేష్, తదితరులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించడం అంటే రాజ్యాంగాన్ని అగౌ రవపరచడమే అని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా చేస్తుందని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఈ దేశంలో ప్రతి పౌరునికి ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, ప్రజానాట్యమండలి జగన్, టిడిపి నాయకులు తిమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, డి వై ఎఫ్ ఐ నాయకులు శ్రీనివాస్ ,తులసిరామ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రవీంద్రనాథ్, సురేష్, కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, రైతు సంఘం నాయకుడు కిషోర్, సిఐటియు నాయకులు మహేశ్ ఉన్నారు.

## చిన్నపాటి చేపలను వేటాడడం చట్టరీత్యా నేరం

### - ఎస్సై జగన్మోహన్

**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చెల్లపాడు గ్రామంలో కృష్ణా నది తీర ప్రాంతంలో అలవి వల వేట కొనసాగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం స్థానిక ఎస్సై జగన్మోహన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించగా, అలివి వలను పట్టుకోవడం జరిగింది. ప్రభుత్వం నిషేధిత అలవి వలతో కొందరు జాలర్లు చిన్నపాటి చేపలను సైతం వలతో వేటాడడం చట్టరీత్యా నేరమని ఎస్సై అన్నారు. అలవి వలపై నిర్వహించిన దాడుల్లో ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగింది. కాలూరు గ్రామానికి చెందిన కొందరు జాలర్లు అజయ్ వెంకన్నలతో చేపలు పట్టడం జరుగుతుండడంతో వారితో పాటు కృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని మొత్తం ముగ్గురుపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి సంఘటనపై ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ మండల పరిధిలోని కృష్ణ నది తీరంలో ఎవరైనా నిషేధిత అలివి వలతో చేపల వేట కొనసాగిస్తే, చట్టరీత్య క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము అని హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
21 డిసెంబరు 2024

## మారిపోనున్న నల్లమల రూపురేఖలు.




**అచ్చంపేట, మేజర్ న్యూస్ :** శ్రీశైలం- హైదరాబాద్ హైవే పై వాహనాలు వచ్చి వెళ్లడానికి అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి నాలుగు వరుసల జాతీయ రహదారి విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని,జాతీయ రహదారిపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణికులు ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి.

### రైతు సంఘం జేపీసీ అధ్యక్షులు బండెల రామచంద్రారెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని రైతు సంఘం జేపీసీ అధ్యక్షులు బండెల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ సగం మందికే రుణమాఫీ జరిగిందని, మిగతా రైతులకు రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టూ తిప్పుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు, ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు, ముఖ్యమంత్రి, మంత్రులు ఎవరికి తోచినట్టు వారు ప్రకటనలు ఇస్తున్నారే తప్ప ఆచరించడం లేదన్నారు, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతే రానున్న స్థానిక ఎన్నికల్లో రైతుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు, రైతులను ఇబ్బందులకు గురిచేసిన ఆయా పార్టీల ప్రభుత్వాలకు దేశంలో పుట్టగతులు లేకుండా పోయాయని గుర్తు చేశారు, రుణమాఫీ కానీ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు, లేనియెడల రుణమాఫీ కానీ రైతుల జాబితా తయారు చేసి కలెక్టరేట్, సెక్రటేరియట్ ను రైతులతో కలిసి ముట్టడిస్తామని బండెల రామచంద్రారెడ్డి హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గుత్తి వెంకటయ్య, ఎద్దుల రామకృష్ణారెడ్డి, ముతబన్న శ్రీను, తలసాని కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, యాదగిరి రెడ్డి, కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

## విశ్రాంత తహసిల్దార్, రామకృష్ణ చారి మరణం జిల్లా రెవెన్యూ శాఖకు తీరని లోటు,

- రెవెన్యూ శాఖలో ఆయన సేవలు మరెవలేనివి,
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విశ్రాంత తహసిల్దార్, కలెక్టరేట్ రెవిన్యూ భూ సేకరణ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చారి మరణం జిల్లా రెవెన్యూ శాఖకు తీరని లోటు అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని మృతిచెందిన రామకృష్ణ చారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, రామకృష్ణ చారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని నిర్మించిన, నిర్మించనున్న ప్రాజెక్టులు, రహదారులు, వివిధ అభివృద్ధి పనులకై సేకరించే భూ సేకరణ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చారి మృతి చెందడం రెవెన్యూ శాఖకు తీరని లోటు అని అన్నారు. కొత్తగా వచ్చే రెవెన్యూ ఉద్యోగులకు రామకృష్ణ చారి ఒక మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం ఖాజా మైనుద్దీన్ మాట్లాడుతూ... 2004లో తాహసిల్దారుగా ఉద్యోగ విరమణ పొంది, 2016 జిల్లా ఆవిర్భావం నుండి కలెక్టరేట్ లో భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించారని కొని ఆడారు. రామకృష్ణ చారి మరణం జిల్లా రెవిన్యూ శాఖకు తీరని లోటు అని ఆయన తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ అధికారులు రామకృష్ణా చారి మృతదేహానికి నివాళులు అర్పించారు.

## మైదాన ప్రాంత గిరిజనులు ఏజెన్సీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిని తొలగించాలి.

- ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో బోనాఫైడ్ ఇచ్చిన ప్రధాన ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- అర్హులు లేని వారికి ఏజెన్సీ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- తెలంగాణ గిరిజన సంఘం ఆర్డీవో వినతి.



**అచ్చంపేట .మేజర్ న్యూస్ :** అచ్చంపేట ప్రాంతంలోని పదర, అమ్రాబాద్, అచ్చంపేట, బల్మూర్, లింగాల, ప్రాంతంలో ఏజెన్సీ గ్రామాలలో నివాసముంటున్న ఆదివాసి లంబాడి, ఎరుకుల, వారికి ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇస్తూ మైదాన ప్రాంతంలో ఉండే దేవరకొండ,చందంపేట, మిర్యాలగూడ, మైదాన ప్రాంత గిరిజనులకు ఏజెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడంతో ఏజెన్సీ ప్రాంతంలో ఉండే గిరిజనులకు అన్యాయం జరిగిందని, అట్లాంటి వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్డీఓకి శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం నేతలు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ 2017 సంవత్సరంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పదర, అమ్రాబాద్, లింగాల, అచ్చంపేట, ప్రాంతాల్లో అర్హులు లేని గిరిజనులకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని, ఇది సరైన కాదని, అనేకసార్లు తాసిల్దారులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకుండా అవినీతికి పాల్పడుతూ అక్రమంగా సర్టిఫికేట్ ఇస్తూ సహకరించిన తాసిల్దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ గిరిజన సంఘంగా డిమాండ్ చేశారు. మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు ఏజెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడంతో ఏజెన్సీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గిరిజనులకు అన్యాయం జరిగిందని ఉద్యోగాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏజెన్సీ హక్కులు దక్కాల్సిన వారికి ఏజెన్సీ హక్కులు దక్కకుండా ఏజెన్సీ హక్కులు లేనటువంటి వారికి ఏజెన్సీ హక్కులు దక్కడం దుర్మార్గం అని అన్నారు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో విచారణ చేసి ఎవరైతే ఏజెన్సీ సర్టిఫికెట్ ఇచ్చారు అట్లాంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అట్లాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు రానటువంటి వారు అర్హులు కలిగినటువంటి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కొందరు ఏజెన్సీ ప్రాంతంలో నివాసం ఉంటూ ఈ ప్రాంతంలో చదవకుండా సుదూర ప్రాంతాల్లో చదివినటువంటి వాళ్ళు కూడా మూతపడ్డ ప్రైవేటు పాఠశాలలో చదివినట్టుగా బోనఫైడ్ తీసుకొని ఉద్యోగాలు పొందిన వారిని కూడా గుర్తించి అట్లాంటి వాళ్ళు కూడా ఉద్యోగాల నుంచి తొలగించాలని సంఘంగా వారు డిమాండ్ చేశారు. దాదాపుగా ఏజెన్సీ ప్రాంతంలో అర్హులు లేనటువంటి వారికి 600 మంది దాకా ఉద్యోగ అవకాశాలు పొందారని అట్లాంటి వాళ్ళు ఉన్నారని అన్ని రంగాల్లో ఉపాధ్యాయ రెవిన్యూ హెల్త్ డిపార్ట్మెంట్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందారని అట్లాంటి వాళ్ళను గుర్తించి ఉద్యోగాల నుంచి తొలగించి అర్హులు కలిగిన ఏజెన్సీ గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని ఆర్డీవో గారిని వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం తాలూకా కార్యదర్శి దగ్గ నాయక్ గిరిజన నాయకులు లక్ష్మణ్ బాలు వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## బాలల హక్కుల ఉల్లంఘనను నివారించాలి

- బాల్యవివాహాలు లేని సమాజానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ తారాసింగ్



**లింగాల (బల్మూరు),మేజర్ న్యూస్:** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే బాలల హక్కులు ఉల్లంఘనను నివారిస్తూ, బాలల హక్కులు సక్రమంగా అమలు అయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ తారా సింగ్ అన్నారు. శుక్రవారం బల్మూరు మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ అధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లలు లైంగిక వేధింపులకు అక్రమ రవాణా నివారణ,బాలల హక్కుల రక్షణ పై మండల స్థాయి అధికారుల సమావేశం జిహెచ్ఎం నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ బాల్య వివాహాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. కిషోర్ బాలికలు ఎదుగుదల గురించి ఎప్పటికప్పుడు వైద్య ఆరోగ్య శాఖ అన్ని విధాలా హెల్త్ క్యాంప్ లు నిర్వహించి సరిపడ వైద్యం అందజేస్తామని అన్నారు. బలహీనంగా ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి సరిపడ మందులు అందజేస్తామని అన్నారు. ఎస్ ఐ రమాదేవి మాట్లడుతూ బాలలను అక్రమ రవాణా, లైగింక వేధింపులు గురిచేసినా, బాల్య వివాహాలు జరిపిన, బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపై చెట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల బాలికలు ఎలాంటి ఇబ్బందులకు గురి అయిన వెంటనే పోలీస్100 కు గాని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి లేదా షీ టీంకు సమాచారం అందజేయాలని కోరారు. సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా జాగ్రత్త పాటించాలని. ఏలాంటి మెసేజ్ ఓటిపీ లు వచ్చిన స్పందించ వద్దని సూచించారు. ఐసీడీఎస్ సిడీపీఓ దమయంతి మాట్లాడుతూ బాల్య వివాహాల నివాలణలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో కిషోర్ బాలికలకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు జరుగకుండా తగురీతిలో జాగ్రత్త తీస్కొని ముందుగానే కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపారు. ఎంపిడిఓ రాఘవులు మాట్లడుతూ గ్రామ పంచాయితీలో జరిగే సమావేశాలలో బాల్య వివాహాలు జరగ కుండా ఎప్పటికపుడు అవగహన సదస్సులు నిర్వహిస్తూ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎం ఆడ్ హెచ్ ఓ డాక్టర్ తారాసింగ్. ఎస్ ఐ రమాదేవి. ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి, ఎంపిడిఓ రాఘవులు,షీ టీమ్ పద్మ, కోనేరు సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఏంజనేయులు, ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్, జకీర్ హుస్సేన్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన వరి ధాన్యాన్ని వెంటనే తూకాలు వేసి రైస్ మిల్లులకు తరలించారు.

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని పెబ్బేరు మార్కెట్ యార్డు, కంచిరావు పల్లి ఐ.కే.పి, సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అకస్మాత్తుగా వచ్చే వర్షాల నుండి ధాన్యానికి రక్షణ కల్పించే విధంగా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757